# NSS REGULAR ACTIVITIES - YOGA DAY









...బర్ 2016 | పేజీలు 20

గరిష్ఠం 32°c

కనిష్ఠం 16°c

ఖమ్మం



# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

కొర్ట్స్ : జాతీయసేవా పథకం(ఎన్ఎస్ఎస్), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో మొత్తం 102మంది విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రయ్య మాట్లాడారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రతీ ఏడాది వందమందికి పైగా రక్తదానం చేస్తున్నారని, రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ సీహెచ్ జగదీశ్వరరావు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ బాలు, డాక్టర్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏచంద్రశేఖర్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ సుధాకర్, కళాశాల వైస్‌చైర్మన్ శాస్త్రి, కో ఆర్డినేటర్ సునంద, ప్రవీణ్, అనిత పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

HEALTH
AWARENESS
PROGRAMME
10.09.2017

MALERIA, DENGUE
ETC,

DISTRICT MEDICA AND
HEALTH OFFICER
Dr. Kondala Rao
DISTRICT MALERIA OFFICER
Dr. Rambabu

నవతెలంగాణ

డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా

# వ్యాధులపై అవగాహనా సదస్సు

• హాజరైన డీఎంహెచ్ఓ, జిల్లా మలేరియా అధికారి

నవతెలంగాణ - రఘునాథపాలెం

ఖమ్మంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా తదితర వ్యాధులపై ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ వీరభద్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా॥ కొండలరావు, విశిష్ట అతిథిలుగా సిద్ధార్థ మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డా॥ రవికుమార్, జిల్లా మలేరియా అధికారి రాంబాబులు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్ కొండలరావు మాట్లాడుతూ ఏడిస్ ఈజిప్ట్ అనే దోమ కాటు వలన డెంగ్యూ జ్వరం వ్యాపిస్తుందని, ఈ జ్వరం వచ్చినప్పుడు ప్లేట్‌లెట్స్ అనే రక్తకణాలు తగ్గిపోయి మనిషి మరణించే ప్రమాదం ఉందని ఆయన చెప్పారు. జ్వరం, తలనొప్పి, కీళ్లనొప్పులు, ఆకలి మందగించడం, వాంతులు అవుతాయని ఈ లక్షణాలు కనపడిన వెంటనే డాక్టరును సంప్రదించాలని కోరారు. ఇంట్లో చుట్టుపక్కల పరిశుభ్రత పాటించాలని, నీటి నిలువ ఉండకూడదని, కూలర్స్, ట్యాంకులు, తొట్లు, పూలకుండీలలో నీరు నిలువవుండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డీఎంఅండ్ హెచ్ఓ కొండలరావు వివరించారు.

జిల్లా మలేరియా అధికారి రాంబాబు మాట్లాడుతూ నీటిలో లార్వాలు ఏ విధంగా తయారవుతాయి, వాటికి ఎలాంటి మందులు వాడాలి, మలేరియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు విద్యార్థులకు ఆయన వివరంగా తెలియచేశారు. అనంతరం సిద్ధార్థ మెడికల్ కళాశాల ప్రొ॥ డా॥ రవికుమార్ మాట్లాడుతూ వారంలో ఏదో ఒక రోజు డ్రై డేగా ఆచరించి ఇంట్లో నిలువ ఉన్న నీరు పారబోసి పాత్రలు ఎండబెట్టాలని, అప్పుడు నిలువ ఉన్న దోమలు, గుడ్లు నాశనం అవుతాయని ఆయన అన్నారు. అనంతరం డెంగ్యూ వ్యాధి నివారణ గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి జగదీశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికార్లు ప్రభాకరరావు, పరమేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొండలరావు

## పరిశుభ్రత పాటించాలి

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచితే వ్యాధులకు దూరంగా ఉంటామని డీఎంహెచ్ఓ డాక్టర్ ఎ.కొండలరావు అన్నారు. బుధవారం ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దోమల వల్ల కలిగే నష్టాలను అంచనావేస్తూ పరిసరాల్లో విస్తరించకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ రాంబాబు, రవికుమార్, సత్యనారాయణరెడ్డి ప్రసంగించారు. ప్రిన్సిపల్ డాక్టర్ యు.వీరభద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్ఎస్ఎస్ జిల్లా సమన్వయకర్త జగదీశ్వరరావు, ఇతర ఎన్ఎస్ఎస్ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ కొండలరావు



S.R. & B.G.N.R. Govt. Degree Arts
College - Khammam
on




College - Khammam




S.R. & B.G.N.R. Govt. Degree Arts & Science
College - Khammam
NATIONAL SERVICE SCHEME
HEALTH AWARENESS PROGRAMME
on




NATIONAL SERVICE SCHEME
HEALTH AWARENESS PROGRAMME
on

SWACHA BHARAT

07.01.2018 to 09.01.2018.





Leeee

PRINCIPAL
S.R & B.G.N.R. Govt. Arts &
Science College (NAAC-B++)
Autonomous-KHAMMAM

# హెచ్ఐవీ బాధితులకు మానసిక ధైర్యం ఇవ్వాలి

## జడ్పీ ఛైర్‌పర్సన్ కవిత

టౌన్ : హెచ్ఐవీ బాధితులకు మానసికంగా ధైర్యం ఇవ్వాలని జడ్పీ ఛైర్‌పర్సన్ గడిపల్లి కవిత కోరారు. ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా గురువారం ఆశా పాజిటివ్ పీపుల్ అసోసియేషన్ (అప్సా ప్లస్) ఆధ్వర్యంలో నగరంలో పెవిలియన్ గ్రౌండ్ నుంచి జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జడ్పీ ఛైర్‌పర్సన్ కవిత మాట్లాడుతూ హెచ్ఐవీ బాధితులకు అప్సా ప్లస్ ఎంతో సహకారం అందించడం అభినందనీయమన్నారు. డీఎంహెచ్‌వో కొండల్‌రావు, జిల్లా ప్రోగ్రాం అధికారి డి. సత్యకుమార్ మాట్లాడుతూ హెచ్ఐవీ పట్ల ప్రజల్లో అవగాహన కలగడం శుభ పరిణామమన్నారు. అప్సా ఆధ్వర్యంలో హెచ్ఐవీ బాధితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందేలా చేయడం, అలాగే సత్యసాయి బాబా ట్రస్ట్, క్రిస్టియన్ సర్వీసు సొసైటీలు హెచ్ఐవీ బాధితులకు పౌష్టికాహారం అందజేయడం ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం కాంగ్రెస్ మైనార్టీ కార్యాలయం తరఫున చోటే బాబా హెచ్ఐవీ బాధితులకు ఇచ్చిన బెడ్‌షీట్స్‌ను అప్సా సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అప్సా ప్లస్ ప్రాజెక్టు డైరెక్టర్ అటికె శంకర్, కే. పుల్లారెడ్డి, ఎస్‌కే. గౌస్ పాషా, బి. పద్మావతి, కృష్ణకుమారి, సుధాకర్, జ్యోతిలు పాల్గొన్నారు.

### యువజన క్రీడలశాఖ ఆధ్వర్యంలో...

స్పోర్ట్స్ : ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా జిల్లా యువజన, క్రీడలశాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీనిర్వహించారు. ఈర్యాలీలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, ఎన్‌జీవో సంస్థలు పలువురు కళాకారులు పాల్గొన్నారు. ఈర్యాలీని పెవిలియన్‌గ్రౌండ్‌లోమేయర్ పాపాలాల్, జడ్పీ ఛైర్‌పర్సన్ గడిపల్లికవిత , డీవైఎస్‌వో గౌస్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్‌పర్సన్ కవిత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో కొండల్‌రావు, డీవైఎస్‌వో గౌస్ తదితరులు పాల్గొన్నారు.




యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీ

### ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో..

ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా గురువారం ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ మూడు యూనిట్ల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యు. వీరభద్రయ్య మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి సీహెచ్. జగదీశ్వరరావు, వీవీ సర్వేశ్వరరావు, ఏ. చంద్రశేఖర్ పాల్గొన్నారు.

### శాంతినగర్ పాఠశాల ఆధ్వర్యంలో...

అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గురువారం నగరంలో శాంతినగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు బ్యానర్లు, ప్లకార్డులతో శాంతినగర్, ముస్తఫానగర్, జమ్మిబండ బజార్లలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి మాట్లాడుతూ ప్రపంచం ఎదుర్కొంటున్న ఎయిడ్స్ మహమ్మారిని పారద్రోలేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎం శోభారాణి, సత్యం, శ్రీధర్ బాబు, ఉద్దండు సాహెబ్, జనార్ధన్ (?) , శ్రీహరి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

SR&BGNR GDC




NSS day సందర్భంగా పాటల పోటీలు నిర్వహిస్తున్న NSS PO —

SWATCHA BHARATH - 28/12/2017




శ్రమదానం చేస్తున్న NSS వాలంటీర్లు.

PRINCIPAL
S.R & B.G.N.R. Govt. Arts &
Science College (NAAC-B++)
Autonomous-KHAMMAM

# FREE EYE TESTING CAMP







PRINCIPAL
S.R & B.G.N.R. Govt. Arts &
Science College (NAAC-B++)
Autonomous-KHAMMAM